## ప్రజల మాట ప్రగతి బాట

## బెల్లంపల్లి నియోజకవర్గం





పెర్కపల్లి లంబాడీతండా లో పూర్తయిన సీసీ రోడ్డు



బట్వాన్‌పల్లి ఆటోస్టాండ్ ఇటీవల నిర్మించిన సీసీ రోడ్డు

# పెర్కపల్లికి మహర్దశ

- వాడవాడనా సీసీ రోడ్లు , సైడ్ డ్రైన్ల నిర్మాణాలు
- పల్లె ప్రగతి పనులపై ప్రత్యేక శ్రద్ధ



పాతపెర్కపల్లి లో నిర్మించిన సీసీ రోడ్డు




బెల్లంపల్లిరూరల్, అక్టోబర్ 28: ఐదేళ్లుగా పెర్కపల్లి గ్రామపంచాయతీ అభివృద్ధి బాటలో అడుగులు వేస్తున్నది. బెల్లంపల్లి ఎమ్మెల్యే దుర్గం చిన్నయ్య అందిస్తున్న సహకారాన్ని అందిపుచ్చుకుని నిధులను సద్వినియోగపర్చుకుంటున్నది. గత ప్రభుత్వాల హయాంలో మోకాళ్ల లోతు బురదతో కూడుకుపోయిన గ్రామంలోని మట్టిరోడ్లకు మహర్దశ వచ్చింది. గ్రామంలోని ప్రతి వార్డులో సీసీ రోడ్లు, మురుగునీటి కాలువల నిర్మాణాన్ని పూర్తి చేసుకుని సమస్యల సుడిగండంలో నుంచి బయటపడి అభివృద్ధి పథంలో ముందుకు సాగుతున్నది. సర్పంచ్ రామగోని పద్మావతి, కో ఆప్షన్ సభ్యులు రామగోని అశోక్‌గౌడ్ నిరంతర కృషితో గ్రామం సరికొత్తగా రూపుదిద్దుకుంటున్నది. మరో వైపు పన్నుల వసూళ్లలోనూ స్ఫూర్తిదాయకంగా నిలుస్తున్నది. రోడ్లు, రహదారుల వెంట పచ్చని మొక్కలను పరిరక్షించడంతో పాటు చెత్త వేయకుండా గ్రామస్తుల్లో చైతన్యాన్ని నింపడంతో స్వచ్ఛ గ్రామంగానూ అందరి ప్రశంసలందుకుంటున్నది.

**గ్రామంలో చేపట్టిన సీసీ రోడ్లు, సైడ్‌డ్రైన్‌లు**

సింగతి బలరాం ఇంటి నుంచి పనాస వెంకటి ఇంటివరకు రూ.5లక్షలతో సీసీ రోడ్డు నిర్మాణం , సింగతి పోచయ్య ఇంటి నుంచి పుల్లపోచయ్య ఇంటివరకు రూ.4,50లక్షలతో సీసీ రోడ్డు, పాతపెర్కపల్లి పల్లె ప్రకృతివనం వద్ద రూ.3 లక్షలతో సీసీ రోడ్డు, బాకం రాము ఇంటి నుంచి పైశెట్టి శ్రీనివాస్ ఇంటి వరకు రూ.3 లక్షలతో సీసీ రోడ్డు, గొడిశెల పోశం ఇంటి నుంచి చిలుముల స్వామి ఇంటివరకు రూ.3 లక్షలతో సీసీ రోడ్డు, ఆవునూరి భూమయ్య ఇంటి వద్ద రూ లక్ష వ్యయంతో సీసీరోడ్డు, పాతపెర్కపల్లి హన్మాన్‌గుడి నుంచి పల్లె ప్రకృతివనం వరకు రూ 4.50 లక్షలతో సీసీడ్రైన్, గొడిశెల పోశం ఇంటి నుంచి నల్లూరిరాజం ఇంటి వరకు రూ.3 లక్షలతో సీసీ డ్రైన్, పనాస అంజయ్య ఇంటి నుంచి ఆటోస్టాండ్ వరకు రూ.4 లక్షలతో సీసీ డ్రైన్, చిలుముల రాజం ఇంటి నుంచి చిలుముల మల్లేశం ఇంటివరకు రూ.4 లక్షలతో సీసీరోడ్డు, ఇడిగిరాల లక్ష్మయ్య ఇంటి వద్ద రూ లక్షతో సీసీరోడ్డు, చిలుముల లక్ష్మి ఇంటి వద్ద రూ లక్షతో, ఇస్లావత్ రాజు ఇంటివద్ద రూ లక్షతో, ఇస్లావత్ రాజు ఇంటి వద్ద రూ లక్షతో, జర్పుల వెంకునాయక్ ఇంటి నుంచి భూక్యా మంధ్యానాయక్ ఇంటి వరకు రూ లక్షతో బానోతు పరశురాం ఇంటివద్ద రూ లక్షతో, అజ్మీరా నేరు ఇంటి నుంచి ఇస్లావత్ చందు ఇంటి వరకు రూ 4 లక్షలతో, బంజరదొడ్డి వద్ద రూ. 2లక్షలతో సీసీ రోడ్ల నిర్మాణాలను పూర్తి చేశారు. కృష్ణ ఇంటి నుంచి గొర్ల భానేశ్ ఇంటి వరకు రూ.2 లక్షలతో, ఎలిశాల మల్లేశ్ ఇంటి నుంచి కుదిరె మల్లమ్మ ఇంటివరకు రూ.2 లక్షలతో, బంజెరుదొడ్డి నుంచి అజ్మీరా గంగాధర్ ఫీల్డ్ వరకు రూ 5 లక్షలతో, బంజెరుదొడ్డి నుంచి శ్మశా నవాటిక వరకు రూ.5 లక్షలతో, పాతపెర్కపల్లి నుంచి పోచమ్మ టెంపుల్ వరకు రూ.5 లక్షలతో ,కొత్త పెర్కపల్లి నుంచి పోచమ్మ టెంపుల్ వరకు రూ 2 లక్షలతో సీసీరోడ్లను పూర్తి చేశారు. పాతపెర్కపల్లి నుంచి వాటర్‌ట్యాంక్ వరకు రూ.3 లక్షలతో, పిల్లల మల్లమ్మ ఇంటి నుంచి జంగెపల్లి శంకర్ ఇంటి వరకు రూ.5 లక్షలతో సీసీ డ్రైన్ నిర్మాణాలను చేపట్టారు. రూ 12 లక్షలతో శ్మశానవాటిక, రెండున్నర లక్షలతో కంపోస్టు షెడ్ నిర్మాణాన్ని పూర్తి చేసుకున్నారు. రూ.18 లక్షలతో ఇటీవల మహిళా సమాఖ్య భవనాన్ని ఎమ్మెల్యే దుర్గం చిన్నయ్య చేతులమీదుగా ప్రారంభించారు. వీటితో పాటు గ్రామంలోని నాలుగుచోట్ల 1హెచ్‌పీ పంపులను, తాగునీటి బోర్‌లను ఏర్పాటు చేసుకుని సమస్యలను పరిష్కరించుకుంటూ గ్రామపంచాయతీని ప్రజలందరి సహకారంతో అభివృద్ధి పథంలో నడిపిస్తున్నారు.

### అందరి సహకారంతోనే అభివృద్ధి ..

మా గ్రామపంచాయతీలో గతంలో అనేక సమస్యలతో ప్రజలు ఇబ్బందులు పడ్డారు. సరైన రోడ్లు లేక త్రాగునీరు లేక నానా యాతన అనుభవించారు. వర్షాకాలం వస్తే అంతర్గత రోడ్లు బురదతో నడవడానికి కూడా వీలు లేకుండా మారేవి. ఎమ్మెల్యే దుర్గం చిన్నయ్య కు ఇక్కడి సమస్యలను విన్నవించాం. ఆయన పంచాయతీ అభివృద్ధికి తనవంతుగా నిధులు మంజూరు చేశారు. ఎక్కడా నిధులు పక్కదారి పట్టకుండా ప్రతీ వార్డులో సీసీ రోడ్లు, సైడ్‌డ్రైన్‌ల నిర్మాణాలతో పాటు త్రాగునీటి ఇబ్బందులు తీర్చేందుకు వినియోగించాం.గ్రామంలో స్వచ్ఛ కార్యక్రమాలు నిరంతరం చేపడుతూ పరిశుభ్రంగా ఉంచేలా చూస్తున్నాం. పంచాయతీ కార్యదర్శి వీరబాబు కృషితో పన్నుల వసూళ్ల మా పంచాయతీ ఆదర్శంగా నిలిచింది. గ్రామ అభివృద్ధిలో ప్రతీ ఒక్కరి సహకారం మాకు తోడైంది. భవిష్యత్తులో మరిన్ని అభివృద్ధి కార్యక్రమాలను పూర్తి చేసుకుని మా గ్రామాన్ని మరింత అందంగా తీర్చిదిద్దుకుంటాం.

**-రామగోని పద్మావతి,పెర్కపల్లి సర్పంచ్**

## ఎన్నికల ప్రచారంలో డీజేలకు అనుమతి లేదు

- బెల్లంపల్లి నియోజకవర్గ రిటర్నింగ్ అధికారి రాహుల్

బెల్లంపల్లి, అక్టోబర్ 28: ఎన్నికల ప్రచారంలో మైక్‌కు అనుమతి పొందడం అంటే డీజేకు అనుమతి ఇచ్చినట్లు కాదని, డీజేలకు అనుమతి లేదని, ఒకటి, రెండు మైకులు మాత్రమే వినియోగించుకోవాలని బెల్లంపల్లి రిటర్నింగ్ అధికారి రాహుల్ తెలిపారు. నవంబర్ 30 వరకు జరిగే ఎన్నికల ప్రచారం, అనుమతి దరఖాస్తు విధి విధానాలపై ఆయన శనివారం ఒక ప్రకటన విడుదల చేశారు. సమావేశాలు, వాహనాలు, మైక్ వినియోగం, ర్యాలీలకు తప్పనిసరిగా అనుమతి తీసుకోవాలని పేర్కొన్నారు. సువిధ యాప్‌లో 48 గంటల ముందే దరఖాస్తు చేసుకోవాలని, మైక్ కోసం మీ సేవలో రూ.వంద చెల్లించి దరఖాస్తు వెంట జత చేయాలన్నారు. ఉదయం ఆరు గంటల నుం చి రాత్రి 10 గంటల వరకు మాత్రమే అనుమతి ఉంటుందని తెలిపారు. ఒకే రోజు ఎన్ని ప్రచార దరఖాస్తులైన దరఖాస్తు చేసుకోవచ్చని, సమయం, మండలం, గ్రామం, ఏతేదీన చాలా స్పష్టంగా ఉండాలని పేర్కొన్నారు. ఒకే సారి ఒకే ఏరియాలో రెండు రాజకీయ పార్టీలు అనుమతి కోరితే మొదటగా వచ్చిన దరఖాస్తుకు మాత్రమే సమయం కేటాయిస్తామని వెల్లడించారు. ఒక రాజకీయ పార్టీ చేస్తున్న ప్రచారాన్ని ఇతర పార్టీ, తటస్థులు అడ్డుకోవడం నేరంగా పరిగణించనున్నట్లు తెలిపారు. రూ. 50వేల కంటే ఎక్కువ మొత్తంతో ప్రయాణిస్తే తగిన ఆధారాలు చూపించాలని సూచించారు.

## ఎక్సైజ్ శాఖ దాడులు

బెల్లంపల్లి, అక్టోబర్ 28: బెల్లంపల్లి ప్రొహిబిషన్ ఎక్సైజ్ స్టేషన్ పరిధిలోని కాసిపేట, తాండూర్, క్యాతన్‌పల్లి మండలాల్లోని పలు గ్రామాల్లో ఎక్సైజ్ పోలీసులు దాడి చేసినట్లు ఎక్సైజ్ సీఐ దీపక్ తెలిపారు. ఈ దాడుల్లో తాండూర్ మండలంలోని రేచిని గ్రామంలో ముక్క నారాయణ వద్ద గుడుంబా పట్టుకున్నట్లు పేర్కొన్నారు. కాసిపేట మండలం దేవాపూర్ గ్రామంలో పెద్ది హరీశ్ వద్ద నుంచి అక్రమంగా విక్రయిస్తున్న మద్యం సీసాలను పట్టుకుని స్వాధీనం చేసుకున్నామని చెప్పారు. మద్దిమాడలో ఎల్లక్క వద్ద నుంచి మద్యం సీసాలను స్వాధీనం చేసుకున్నట్లు వెల్లడించారు. క్యాతన్‌పల్లి మండలంలోని పులిమడుగు, లింగాపూర్ గ్రామాల్లో దాడులు చేసి 900 లీటర్ల బెల్లంపానకం గుర్తించి ధ్వంసం చేసినట్లు వివరించారు. ఈ మేరకు నిందితులపై కేసులు నమోదు చేసినట్లు సీఐ తెలిపారు.

## రూ. 5 లక్షల విలువైన దేశీదారు పట్టివేత



పట్టుబడిన మద్యం బాటిళ్లతో ఎక్సైజ్ అధికారులు


మంచిర్యాల అర్బన్, అక్టోబర్ 28 : సుందిళ్ల బ్యారేజ్ రొమ్మిపూర్ గ్రామం వద్ద ఎక్సైజ్, ఎస్ఎస్‌టీ టీంలు కలిసి 292 దేశీదారు సీసాలను పట్టుకున్నట్లు మంచిర్యాల ఎక్సైజ్ సీఐ నరేందర్ శనివారం తెలిపారు. మహారాష్ట్రలోని చంద్రాపూర్ నుంచి ఓ వాహనంలో ఆరె శ్రీనివాస్, ఆరె భాగ్యవతి, అమోల్ అశోక్ దేశీదారు సీసాలతో వస్తున్నారు. వీరిని ఆపి విచారించగా మంథని మండలం గుంజపడుగులో జరిగే శుభకార్యానికి తీసుకెళ్తున్నట్లు ఒప్పుకున్నారని, పట్టుబడిన మద్యం విలువ సుమారు రూ. 5,08,000 ఉంటుందని వెల్లడించారు. తనిఖీల్లో ఎస్ఎస్‌టీ అధికారి, ఆర్‌అండ్‌బీ డీఈఈ రమేశ్, ఎస్ఐ జీవన్ రెడ్డి, సిబ్బంది రవీందర్ రెడ్డి, మహేశ్, రాజేంద్రప్రసాద్, ఉమారాణి తదితరులు పాల్గొన్నారు.

**గుడుంబా పట్టివేత**

నెన్నెల,అక్టోబర్28: నెన్నెల సమీపంలో శనివారం పెద్ద తండాకు చెందిన దరావత్ రవీందర్ రెండు యూరియా బస్తాలలో 800ల గుడుంబా ప్యాకెట్లు(60 లీటర్లు) బైక్ పై తరలిస్తుండగా పట్టుకున్నట్లు ఎస్ఐ శ్యాంపటేల్ తెలిపారు. గుడుంబా ప్యాకెట్లు , బైక్‌ను స్వాధీనం చేసుకొని రవీందర్ పై కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ తెలిపారు.

## జాడ లేని వాన..ఎండుతున్న పత్తి చేలు

నెన్నెల, అక్టోబర్28: నెల రోజులైనా వర్షం జాడ లేకపోవడంతో నేలలో తేమ శాతం లేక పత్తి చేన్లు ఎండి పోతున్నాయి. నెన్నెల మండలంలో దాదాపు 8 వేల ఎకరాలకు పైగా పత్తి సాగు చేస్తున్నారు. పగటి ఉష్ణోగ్రతలు పెరగడం, రాత్రి వేళల్లో చలి తీవ్రత పెరగడంతో పత్తి పూత, పిందే పూర్తిగా రాలిపోతున్నదని రైతులు వాపోతున్నారు. ఒక్కో చెట్టుకు వంద కాయలు ఉండాల్సి ఉండగా ఇరవై కాయలు కూడా కనిపించడం లేదని ఆందోళన చెందుతున్నారు.



ఎండిపోతున్న పత్తి చేను

## దుర్గా అమ్మవారి చీర, కలశం వేలం



వేలం దక్కించుకున్న వారితో అధికారులు, నాయకులు

బెల్లంపల్లి, అక్టోబర్ 28: బెల్లంపల్లి పట్టణంలోని శాంతి ఖని షాఫ్ట్ ఆవరణలోని దర్గాదేవి అమ్మవారి చీరలు, కలశం వేలం పాటను నిర్వహించారు. శనివారం మైసమ్మ ఆలయ ఆవరణలో నిర్వహించిన వేలం పాటలో ఆలయానికి రూ. 54, 116ల ఆదాయం సమకూరింది. కలశాన్ని మేడ మహేశ్ రూ.11,016కు దక్కించుకోగా, 21 చీరలకు గాను 43,100 ఆదాయం వచ్చింది. దసరా నవరాత్రుల్లో పూజలు అందుకున్న కలశం, చీరలను వేలం పాట నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గని మేనేజర్ సంజయ్‌కుమార్ సిన్హా, సేఫ్టీ అధికారి రాజు, సంక్షేమాధికారి సత్యనారాయణ, టీబీజీకేఎస్ గని పిట్ కార్యదర్శి దాసరి శ్రీనివాస్, యూనియన్ నాయకులు, ఆలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## పూర్వ విద్యార్థుల చేయూత

దండేపల్లి, అక్టోబర్ 28: దండేపల్లి మండల కేంద్రానికి చెందిన పెండ్యాల జమున 2000-01లో దండేపల్లి జడ్పీ ఉన్నత పాఠశాలలో పదవ తరగతి చదువుకున్నది. ప్రస్తుతం ఉట్నూరులో ఉంటున్న జమున వినికిడి సమస్యతో బాధపడుతున్నది. కష్టాల్లో ఉన్న మిత్రురాలి కోసం తనతో పాటు పదవ తరగతి చదువుకున్న విద్యార్థులు శనివారం రూ.40వేల విలువ గల పిండి గిర్నీ అందజేసి ఔదార్యం చాటుకున్నారు. చిన్ననాటి స్నేహితులు అందించిన సహకారంపై జమున ఆనందం వ్యక్తం చేసింది. ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు పాల్గొన్నారు